శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందూ శ్మశానవాటికలో జరుగుతున్న బర్నింగ్ ప్లాట్‌ఫారం నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న టాయిలెట్ బ్లాక్, సిట్టింగ్ గ్యాలరీ, పూజ గది, వాచ్‌మెన్ రూమ్ నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తి చేస్తామని, అంతిమ యాత్రలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, అంజనేయప్రసాద్‌గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించి పోలీస్ స్టేషన్ పనితీరు, ఎఫ్ఐఆర్ నమోదు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ నరేశ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. శనివారం అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం



ఎర్రగడ్డ సుల్తాన్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజల పరిస్థితి దుర్భరంగా మారిందని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ సౌత్ శంకర్‌లాల్‌నగర్, సుల్తాన్‌నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయదవ్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

జేఎస్ఆర్ పాలిమర్స్‌లో అగ్నిప్రమాదం



కంపెనీలో చెలరేగుతున్న మంటలు

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షిరిడీ సాయినగర్ జేఎస్ఆర్ పాలిమర్స్‌లో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. దీపావళి కావడంతో కంపెనీలో పనిచేసే సిబ్బంది, నిర్వాహకులు ఎవరూ లేక అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణ నష్టం గానీ, భారీ ఆస్తి నష్టం గాని సంభవించలేదు. కంపెనీ నుంచి మంటలు రావడం గమనించిన స్థానికులు వెంటనే సనత్‌నగర్ ఫైర్ సిబ్బందికి, బాలానగర్ పోలీసులకు, విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు. బాలానగర్, పోలీసులు, విద్యుత్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై ఆరా తీశారు. అయితే దీపావళి కావడం వలన అర్ధరాత్రి స్థానికంగా ఉన్న కొందరు యువకులు, బాణసంచా, రాకెట్లు కాల్చడంతో ఒక రాకెట్ కంపెనీ షట్టర్ వద్ద పడడంతో మంటలు అంటుకున్నాయని కంపెనీ నిర్వాహకుడు జగన్మోహన్ చెబుతున్నారు. కన్‌స్ట్రక్షన్‌లో ఫ్లోరింగ్‌కు వాడే టైల్స్‌కు ఉపయోగపడే ఉపకరణాలను తయారు చేస్తామని, రెండు రోజుల్లో ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి డెలివరీ ఇవ్వాల్సి ఉండగా ఈ ఘటన చోటు చేసుకుందని వాపోయారు. సుమారు రూ 3లక్షల విలువ చేసే సామగ్రి కాలిపోయి ఉండవచ్చని ఫైర్ స్టేషన్ సిబ్బంది చెప్పారు.

అన్నదానం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముద్దం మల్లికార్జున్ యాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పేదల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్‌యాదవ్ అన్నారు. మంగళవారం అమావాస్య సందర్భంగా హస్మత్‌పేట మెయిన్ రోడ్డు లైన్స్ టౌన్ కాలనీ పోచమ్మ ఆలయం వద్ద, హస్మత్‌పేట అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, మోహన్ ముదిరాజ్, శ్రీకాంత్, ప్రకాష్, శ్యామ్, మహేష్, మణిరత్నం, రాబర్ట్, డివిజన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాలేశం తదితరులు పాల్గొన్నారు.

ఇందూ ప్రాజెక్టుల్లో రిజిస్ట్రేషన్లకు అనుమతించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి, బండ్లగూడ ప్రాంతాల్లో ఇందూ ప్రాజెక్టులకు సంబంధించిన అపార్ట్‌మెంట్స్, విల్లాల కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని కోరుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సుమారు 1000కి పైగా కుటుంబాలు దశాబ్ద కాలంగా రిజిస్ట్రేషన్ కోసం ఎదురుచూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో 555 యూనిట్లు, బండ్లగూడలో 524 యూనిట్లు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్లు జరగలేదని, ఈ విషయంలో సీఎం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టులు 2006లో ప్రారంభమై ఆ తరువాత నిలిచిపోయాయని తెలిపారు. 2016 నాటికి కొంత వరకే పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టులు చేపట్టిన ఇందూ సంస్థ వివాదాలతో తప్పుకోవడం, కొత్త మేనేజ్‌మెంట్ బాధ్యతలు చేపట్టకపోవడం, తెలంగాణ హౌసింగ్ బోర్డు, డెవలపర్(ఇందూ) పట్టించుకోకపోవడం వల్ల కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోర్టుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చినా ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి చట్టబద్ధమైన హక్కులు లేకుండా కొనసాగుతున్నామని, ఈ విషయంలో సీఎం జోక్యం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసేలా హౌసింగ్ బోర్డును ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే కృష్ణారావుకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్



ఎమ్మెల్యే గాంధీకి దీపావళి శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు



ఫతేనగర్‌లో చిన్నారులతో కలిసి క్రాకర్స్ కాలుస్తున్న బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి

వైభవంగా దీపావళి వేడుకలు

- తారాజువ్వల వెలుగులతో మెరిసిన వీధులు
- వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులు



మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీపీసీసీ ప్రొటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారీ



మాజీ మంత్రి హరీష్‌రావుకు దీపావళి శుభాకాంక్షలు చెబుతున్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు



ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్‌ను కలిసి శుభాకాంక్షలు చెబుతున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. తమ జీవితాల్లో వెలుగులు విరజిల్లాలనే కాంక్షతో వెలిగించిన ప్రమిదలు తెలుగు సాంప్రదాయాన్ని ఇనుమడింపజేశాయి. సోమవారం సాయంత్రం నుంచి టపాకాయల మోతతో వీధులు దద్దరిల్లాయి. చిచ్చుబుడ్లు, బొట్లు, మతాబులు, తారాజువ్వల వెలుగులతో వీధులన్నీ కాంతులతో మెరిసిపోయాయి. వాణిజ్య, వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ దుకాణాలను రంగురంగుల పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించి లక్ష్మీ పూజలు చేశారు. అన్ని దేవాలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీపావళిని పురస్కరించుకుని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు మేకల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో ఏసీపీ వేడుకలు..

ఫతేనగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అనాథ చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి అన్నారు. దీపావళి సందర్భంగా ఫతేనగర్ ఓల్డు ఎయిర్ పోర్టు రోడ్డులో ఉన్న తారా అనాథ ఆశ్రమంలో చిన్నారులతో కలిసి బాణసంచా కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాథ పిల్లలను చేరదీసిన తారా హోం వారికి మంచి విద్యాబుద్ధులు, క్రమశిక్షణను నేర్పించి సమాజం గర్వించదగిన వ్యక్తులుగా తీర్చి దిద్దాలని సూచించారు. ఈ వేడుకల్లో ఏసీపీతో పాటు బోయినపల్లి సీఐ, డీఐ, ఎస్సైలు సిబ్బంది, తారాహోం నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు..

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, శివరాజ్‌గౌడ్, పోచయ్య ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు..

ఫతేనగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఫతేనగర్‌కు చెందిన టీపీసీసీ ప్రొటోకాల్ కార్యదర్శి సూరజ్‌తివారీ ఆయన నివాసంలో కలిశారు. మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిబంధనల పేరుతో అధికారి వసూళ్లు!

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ పారిశుధ్య విభాగం సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి క్రాకర్స్ దుకాణాల నిర్వాహకులను దీపావళి రోజున హడలెత్తించారు. నిబంధనల పేరుతో హైదర్‌నగర్ డివిజన్‌లో రూ.25వేల జరిమానా చెల్లిస్తారా? సామగ్రి ఎత్తుకెళ్లమంటారా? అని బెదిరింపులకు దిగి తీరా వేలల్లో పటాకులు, నగదు తీసుకెళ్లారని పలువురు బాధితులు ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనం తీసుకొచ్చి 10 మంది సిబ్బందితో టపాసుల దుకాణాల నిర్వాహకులను భయభ్రాంతులకు గురి చేసి, తమ అవసరాన్నిక్యాష్ చేసుకున్నారని వాపోయారు. ఇలాంటి ఉద్యోగులను వదిలిపెట్టకూడదని, అవినీతి అధికారులకు తగిన శిక్ష పడేలా చూడాలని వేడుకుంటున్నారు. ఇంత జరిగినా సర్కిల్ ఉన్నతాధికారులు తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎస్ఎస్ పాత్రదారేనా? అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. సూత్రదారుల మేరకు ఆయన ఇంతగా దిగజారి వ్యవహరించారా అని ఉద్యోగులు సైతం చర్చించుకుంటున్నారు. విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? వసూళ్లు చేసిన దాంట్లో తిలాపాపం.. తలా పిడికెడులో భాగస్వామ్యం అయినందున వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.



టపాసులు ఎత్తుకెళ్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

బీజేపీని గెలిపించాలి



బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ప్రీతంరెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ నాయకుడు ప్రీతంరెడ్డి అన్నారు. ఈ మేరకు లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కమలం గుర్తుకు ఓటేసి బీజేపీని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధా రవి, వరలక్ష్మి, సులోచన, హుస్సేన్, ప్రేమ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మానసిక స్థితి సరిగా లేని యువకుడి అదృశ్యం



వినయ్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మానసిక స్థితి సరిగా లేని యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆల్విన్‌కాలనీకి చెందిన శేఖర్ కుమారుడు వి.వినయ్‌గౌడ్(28)కు మానసిక స్థితి సరిగా లేదు. కాగా ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగా తెలిసిన వాళ్లు, స్నేహితుల సాయంతో మంగళవారం అతనిని పట్టుకుని ఇంటికి తీసుకువస్తుండగా జేఎన్‌టీయూ వద్దకు రాగానే వాహనం నుంచి దిగి పారిపోయాడు. దీంతో చుట్టుపక్కల గాలించినా ఎటువంటి ఫలితం లేకపోవడంతో తండ్రి కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ



కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం బాలాజీనగర్‌లో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ఐస్‌క్రీం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చెంచు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25న ఎంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కార్మిక యూనియన్ ఎన్నికలు



ఎంటీఏఆర్ కంపెనీ

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కార్మిక యూనియన్ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నెల 25న ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మొత్తం 6 యూనిట్లు ఉన్న సంస్థలో (బాలానగర్ -2, గాంధీనగర్ -3, షాపూర్‌నగర్ -1) సుమారు 2,500 మంది కార్మికులు పని చేస్తుండగా 469 మంది పర్మినెంట్ కార్మికులు ఈ ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అధ్యక్ష పదవి కోసం బీఎంఎస్(త్రిశూలం గుర్తు), బీఆర్‌టీయూ(బాణం గుర్తు), సీఐటీయూ(స్టార్ గుర్తు) యూనియన్లు పోటీ పడుతున్నాయి. బీఎంఎస్ నుంచి అధ్యక్షుడిగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు, బీఆర్‌టీయూ నుంచి బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సీఐటీయూ నుంచి విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నారు. 22న సీఐటీయూ, 23న బీఎంఎస్, 24న బీఆర్ఎస్ గేట్ మీటింగ్‌లను నిర్వహించి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు కార్మిక యూనియన్లు పోటీ పడుతున్నాయి.

బస్తీ దవాఖానాల్లో వసతులు కల్పించాలి

బీఆర్ఎస్ నేతల డిమాండ్ ● పలు ఆస్పత్రుల పరిశీలన

కూకట్‌పల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బంది, ఏఎన్ఎమ్‌లకు జీతాలు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం మూసాపేట పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఆయన అక్కడ అందుతున్న వైద్యసేవలపై పీహెచ్‌సీ డాక్టర్ సంధ్యను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పేదలకు అందిస్తున్న వైద్యం, మందులు, ఇతర సేవలపై ఆరా తీశారు. ఆశా వర్కర్‌లకు పెరిగిన జీతాలపై ఆరా తీయగా గతంలో ఇస్తున్న జీతాలు మాత్రమే ఇస్తున్నారని పెరిగిన జీతాలు రావడంలేదని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే బీఆర్ఎస్ హయాంలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి, వారికి అవసరమైన అన్ని రకాల పరీక్షలు ఉచితంగానే అందించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లో..

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల ఆరోగ్యం కోసం బస్తీ దవాఖానాలను అందుబాటులోకి తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నడపడంలో విఫలమైందని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని బస్తీ దవాఖానాను మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన చార్ట్‌ను చూసి అన్నీ ఇక్కడ అమలు చేస్తున్నారా అని సిబ్బందిని ప్రశ్నిస్తే వారి నుంచి సరైన సమాధానం రాలేదు. షుగర్, బీపీ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇకనైనా మేల్కొని ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, హనుమంతరావు, జీఎల్ఎన్ రెడ్డి, మహబూబ్, తులసి రెడ్డి, సూరిబాబు పాల్గొన్నారు.

పర్వత్‌నగర్‌లో..

అల్లాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం, రాజీవ్‌గాంధీ నగర్ బస్తీ దవాఖానాలను కార్పొరేటర్ సబీహ బేగం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు ఆరోగ్య కేంద్రాల్లో వసతులు లేవని, సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందికరంగా మారిందన్నారు. గతంలో అధిక సంఖ్యలో డెలివరీలు అయ్యే ఆరోగ్య కేంద్రాల వైపు ప్రజలు చూడటం లేదని, ఇదంతా ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ పనితీరుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సయ్యద్ రియాజ్, అస్లం, సాంబయ్య, కల్యాణ్ నాయక్, రాజు, పాండు, జుబేర్, అప్పన్న, అఫ్జల్, పార్వతి, సత్య, లక్ష్మి, రేవతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మూసాపేట పీహెచ్‌సీలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

వెంకటేశ్వరనగర్‌లో..

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాను స్థానికులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పరిశీలించారు. దవాఖానాలో ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఆరు నెలల నుంచి జీతాలు సక్రమంగా అందడం లేదని, అలాగే ప్రజలకు అవసరమైన మందులు, ల్యాబ్ రిపోర్టు తీసుకురావడానికి రవాణా ఖర్చుల బిల్లు, ఆస్పత్రి మెయింటెనెన్స్ బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జీతాలు, బిల్లులు రాక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తే, ఇప్పటి ప్రభుత్వం వాటి నిర్వహణ గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బస్తీ దవాఖానాల్లో మౌలిక వసతులు కల్పించాలని, సిబ్బందికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



బస్తీ దవాఖానాను పరిశీలించిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



పర్వత్‌నగర్ యూపీహెచ్‌సీ సిబ్బందితో కార్పొరేటర్ సబీహ బేగం



వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మురళీధర్ సొసైటీలో ఉన్న సమస్యలను పరిష్కారిస్తామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మంగళవారం కాలనీలో ఆయన పాదయాత్ర చేశారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో మ్యాన్‌హోల్స్ నుంచి మురుగునీరు పొంగి రోడ్లపై పారుతుందని, దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో రోడ్లు సరిగా లేవని, మంజీర పైప్ లైన్లు లీకై తాగునీరు రోడ్లపై పారుతుందని, విద్యుత్ సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు జీఎస్ మూర్తి, శంకర్, దయాకర్‌రెడ్డి, వరలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, సుధాకర్ తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందూ శ్మశానవాటికలో జరుగుతున్న బర్నింగ్ ప్లాట్‌ఫారం నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న టాయిలెట్ బ్లాక్, సిట్టింగ్ గ్యాలరీ, పూజ గది, వాచ్‌మెన్ రూమ్ నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తి చేస్తామని, అంతిమ యాత్రలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, అంజనేయప్రసాద్‌గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కార్తీక మాసం పూజలు

రాయదుర్గం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో బుధవారం నుంచి కార్తీక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుంచి నవంబర్ 20 వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపోత్సవం వంటి పలు కార్యక్రమాలు ఉంటాయన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో..

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ లక్ష్మీగణపతి ఆలయంలో నేటి నుంచి నెల రోజుల పాటు కార్తీక మాసం పూజలు కొనసాగుతాయని ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 7 గంటలకు ఆకాశదీపార్చన, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామ పుష్పార్చన, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.



రోడ్డు పక్కన చెత్త వేస్తున్న వారిని అడ్డుకుంటున్న సూపర్‌వైజర్ కృష్ణ

రోడ్డుపై చెత్త వేస్తే భారీ జరిమానా

రాయదుర్గం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంటి దగ్గరే చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు ఇవ్వాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. గచ్చిబౌలి గోపన్‌పల్లి జర్నలిస్టు కాలనీ మెయిన్‌రోడ్డులో ఉన్న కాలనీ వారు చెత్తను కవర్లలో తెచ్చి రోడ్డు పక్కన వేస్తున్నారు. దీనిని గుర్తించిన జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్ కృష్ణ సిబ్బందితో కలిసి మంగళవారం జర్నలిస్టు కాలనీలో రోడ్డుపక్కన చెత్త వేస్తున్న వారికి జరిమానాలు విధించారు. చెత్త వేసిన వారితోనే దానిని తీయించి ఇంటికి తీసుకువెళ్లి ఆటో కార్మికులకు ఇవ్వాలని అవగాహన కల్పించారు. మరోసారి బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక స్థితి సరిగా లేని యువకుడి అదృశ్యం



వినయ్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మానసిక స్తితి సరిగా లేని యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆల్విన్‌కాలనీకి చెందిన శేఖర్ కుమారుడు వి.వినయ్‌గౌడ్(28)కు మానసిక స్థితి సరిగా లేదు. కాగా ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగా తెలిసిన వాళ్లు, స్నేహితుల సాయంతో మంగళవారం అతనిని పట్టుకుని ఇంటికి తీసుకువస్తుండగా జేఎన్‌టీయూ వద్దకు రాగానే వాహనం నుంచి దిగి పారిపోయాడు. దీంతో చుట్టుపక్కల గాలించినా ఎటువంటి ఫలితం లేకపోవడంతో తండ్రి కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ కుమార్

మొబైల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురి అరెస్ట్

మియాపూర్, (ఆంధ్రజ్యోతి): ఆటో ప్రయాణికులను టార్గెట్‌గా చేసుకుని మొబైల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 20 మొబైల్స్, ఆటో, ద్విచక్రవాహనం, రూ.2.5లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో ఆటోలో తిరుగుతూ ప్రయాణికులను ఎక్కించుకొని ఫోన్లు, డబ్బులు దోచుకుని ప్యాసింజర్లను కిందికి తోసేస్తూ మహమ్మద్ అజీజ్, మీర్జా ఫకీర్, సాజిద్, మహమ్మద్ అమీర్, ఉమ్మర్ కలిసి దొంగతాలకు పాల్పడుతున్నారు. దీనికి సంబంధించి నగరంలోని అనేక పోలీస్ స్టేషన్లలో 720 కేసులు నమోదయ్యాయి. వీరు దొంగిలించిన మొబైళ్లను అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు తెలిపారు.



ఎమ్మెల్యే గాంధీకి దీపావళి శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాయిబాబాకు దీపావళి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు, కార్యకర్తలు



ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు

వైభవంగా దీపావళి వేడుకలు

- టపాకాయల మోతతో దద్దరిల్లిన కాలనీలు
- తారాజువ్వల వెలుగులతో మెరిసిన వీధులు
- ప్రత్యేక అలంకరణతో ఆకర్షణీయంగా కనిపించిన దుకాణాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. లక్ష్మీ పూజ చేసిన వ్యాపారులు
- వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులు



వేడుకలు జరుపుకుంటున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు చెబుతున్న టీపీసీసీ కార్యదర్శి స్యామల్ కార్తీక్



మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి దీపావళి శుభాకాంక్షలు చెబుతున్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు

భెల్‌కాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ, విద్యుత్‌నగర్ పరిసర ప్రాంతాలలో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.తమ జీవితాల్లో వెలుగులు విరజిల్లాలనే కాంక్షతో వెలిగించిన ప్రమిదలు తెలుగు సాంప్రదాయాన్ని ఇనుమడింపజేశాయి. సోమవారం సాయంత్రం నుంచి టపాకాయల మోతతో వీధులు దద్దరిల్లాయి. చిచ్చుబుడ్లు, ఔట్లు, మతాబులు, తారాజువ్వల వెలుగులతో వీధులన్నీ కాంతులతో మెరిసిపోయాయి. వాణిజ్య, వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ దుకాణాలను రంగురంగుల పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించి లక్ష్మీ పూజలు చేశారు. అన్ని దేవాలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి పలు ప్రాంతాల్లో జరిగిన లక్ష్మీ పూజలు, వేడుకల్లో పాల్గొని ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు..

హైదర్‌నగర్: దీపావళి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు సంజీవరెడ్డి, నాయినేనీ చంద్రకాంత్‌రావు, శివరాజ్‌గౌడ్, పోచయ్య ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాలో వైద్య సేవలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో బస్తీ దవాఖానాను పరిశీలించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు

బస్తీ దవాఖానాల్లో వసతులు కల్పించాలి

- కార్పొరేటర్ మాధవరం రోజాదవి
- పలు ఆస్పత్రులను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాను స్థానికులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పరిశీలించారు. దవాఖానాలో ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఆరు నెలల నుంచి జీతాలు సక్రమంగా అందడం లేదని, అలాగే ప్రజలకు అవసరమైన మందులు, ల్యాబ్ రిపోర్టు తీసుకురావడానికి రవాణా ఖర్చుల బిల్లు, ఆస్పత్రి మెయింటెనెన్స్ బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జీతాలు, బిల్లులు రాక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవాఖనాలను ఏర్పాటు చేస్తే, ఇప్పటి ప్రభుత్వం వాటి నిర్వహణ గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బస్తీ దవాఖానాల్లో మౌలిక వసతులు కల్పించాలని, సిబ్బందికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎల్లమ్మబండలో..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న బస్తీ దవాఖానాను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, వసతుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పేదలకు వైద్యం అందించాలని ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాము, శ్రీనివాస్, వెంకటేష్, రాములుగౌడ్, సాయి, రమేష్, సాగర్, శ్రీకాంత్, ఖాజా, ఫజల్, సురేష్, నవీన్, నాని, ప్రీతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐటీ కారిడార్‌లో ఆటోవాలా స్టంట్స్

- రాయదుర్గం పీఎస్‌లో కేసు నమోదు



టీ హబ్ ఎదురుగా స్టంట్స్ చేస్తున్న ఆటోవాలా

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లోని టీ హబ్ ఎదురుగా దీపావళి వేళ ఆటో డ్రైవర్ స్టంట్స్ చేశాడు. ఆటోతో డ్రైవర్ స్టంట్స్ చేయడంతో స్థానికులు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకోవడంతో వారిని చూడగానే అప్పటి వరకు ఫీట్లు చేస్తున్న ఆటో డ్రైవర్ వేగంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. పోలీసులు పెట్రోలింగ్ వాహనం దిగి వెంబడించినా అతడు దొరకలేదు. ఈ సంఘటనపై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. స్థానికుల నుంచి వీడియోలు సేకరించారు. చుట్టు పక్కల ఉన్న సీసీ టీవీ కెమెరాలను పరిశీలించి పుటేజీలను తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కాగా ఈ ఘటనపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కీలక ప్రాంతమైన ఐటీ కారిడార్‌లో రోడ్లపై ఇలా చేయడం వల్ల హైదరాబాద్ నగరానికి చెడ్డపేరు వస్తోందని, ఇలాంటి అల్లరి మూకల ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

25న ఎంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కార్మిక యూనియన్ ఎన్నికలు

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కార్మిక యూనియన్ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నెల 25న ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మొత్తం 6 యూనిట్లు ఉన్న ఈ సంస్థలో (బాలానగర్ -2, గాంధీనగర్ -3, షాపూర్‌నగర్ -1) సుమారు 2,500 మంది కార్మికులు పని చేస్తుండగా 469 మంది పర్మినెంట్ కార్మికులు ఈ ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అధ్యక్ష పదవి కోసం బీఎంఎస్(త్రిశూలం గుర్తు), బీఆర్‌టీయూ(బాణం గుర్తు), సీఐటీయూ(స్టార్ గుర్తు) యూనియన్లు పోటీ పడుతున్నాయి. బీఎంఎస్ నుంచి అధ్యక్షుడిగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, బీఆర్‌టీయూ నుంచి బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సీఐటీయూ నుంచి విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నారు. 22న సీఐటీయూ, 23న బీఎంఎస్, 24న బీఆర్ఎస్ గేట్ మీటింగ్‌లను నిర్వహించి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు కార్మిక యూనియన్లు పోటీ పడుతున్నాయి.



అంజయ్యనగర్‌లో పర్యటిస్తున్న ఏడీఈ శివప్రసాద్ తదితరులు

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

- గచ్చిబౌలి ఏడీఈ శివప్రసాద్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజాబాటలో తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని గచ్చిబౌలి ఏడీఈ శివప్రసాద్ అన్నారు. విద్యుత్ శాఖ నిర్వహిస్తున్న ప్రజాబాటలో భాగంగా మంగళవారం గచ్చిబౌలి సెక్షన్ అంజయ్యనగర్‌లో ఏఈ భాస్కర్, ఓ అండ్ ఎం సిబ్బందితో కలిసి పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. ప్రాధాన్యతను బట్టి ఎయిర్‌బంచుడ్ కేబుల్ (ఏబీ) అందుబాటులోకి తీసుకువస్తునట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. స్థానికుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రజాబాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పందంగా మహిళ ఉరేసుకుని అత్మహత్య చేసుకున్న ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హుడాకాలనీలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుడాకాలనీ సాయిబాబా ఆలయం సమీపంలో శ్రీనివాస్‌రావు, అతని భార్య కెంద్రేకుల నాగలక్ష్మి(40) నివాసం ఉంటున్నారు. శ్రీనివాస్‌రావు ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. అతడు ఈ నెల 19న రాత్రి డ్యూటీకి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వచ్చి తలుపులు తట్టగా తీయలేదు. కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉండడం కలిపించింది. వెంటనే పోలీసులకు ఫోన్ చేశాడు. పది సంవత్సరాల క్రితం శేరిలింగంపల్లి పాపిరెడ్డికాలనీలో తనకు వచ్చిన ఇందిరమ్మ ఇంటిని అమ్మేయడంతో ఆమె ఆవేదన చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం



వృద్ధురాలి మృతదేహం

చందానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపన్‌పల్లి ఆశ ఆస్పత్రి సమీపంలో సుమారు 70 సంవత్సరాల వయసున్న వృద్ధురాలు మరణించినట్లు స్థానికులు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

నిరుపయోగంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి

- మూడేళ్ల క్రితం పూర్తి చేసుకున్న నిర్మాణం
- అన్ని హంగులతో నిర్మించి విద్యుత్ కనెక్షన్ ఇవ్వని అధికారులు
- షేక్‌పేట్ బ్రిడ్జి ముగింపు కావడంతో తీవ్రంగా ట్రాఫిక్ రద్దీ
- రోడ్డు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్న పాదచారులు



నిర్మాణం పూర్తి చేసుకున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి





నిరుపయోగంగా ఉన్న ఎస్కలేటర్, లిఫ్ట్

రాయదుర్గం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి మల్కంచెరువు వద్ద వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని జీహెచ్ఎంసీ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించింది. మెట్లు, లిఫ్ట్, ఎస్కలేటర్ వంటి అన్ని సౌకర్యాలతో నిర్మాణం పూర్తి చేసి మూడేళ్లు అవుతున్నా నేటికీ ప్రారంభం కాలేదు. అన్ని వసతులు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ సరఫరా ఇవ్వకుండా, ప్రారంభించకుండా వదిలేశారు. దీంతో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన బ్రిడ్జి నిరుపయోగంగా మారింది. ఈ ప్రాంతంలో ఉదయం నుంచి రాత్రి వరకు విపరీతమైన వాహనాల రద్దీ ఉంటుంది. దీనికి తోడు షేక్‌పేట్ ఫ్లైఓవర్ ముగింపు కావడంతో వేగంగా దూసుకువచ్చే వాహనాలతో ప్రజలు రోడ్డు దాటాలంటే భయాందోళనకు గురవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డుదాటుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోయిన, గాయాలపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. కొంతమంది రోడ్డు దాటే క్రమంలో గందరగోళానికి గురవుతూ ద్విచక్రవాహనాలకు, కార్లకు అడ్డుపడుతున్నారు. ఇంత జరుగుతున్నా నిర్మాణం పూర్తి చేసుకున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించాలన్న ఆలోచన అధికారులకు రావడం లేదని పాదచారులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జిని ప్రారంభించాలని కోరుతున్నారు.

బ్రిడ్జిని ప్రారంభించాలి

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించకుండా వదిలేశారు. ఈ ప్రాంతంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో రోడ్డు దాటడానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు రోడ్డు దాటాలంటే కష్టతరంగా మారింది. రోడ్డు దాటుతున్నపుడు జరుగుతున్న ప్రమాదాలను చూస్తుంటే భయంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించాలి.

- పరమానందం, స్థానికుడు

ఇలా ఎందుకు వదిలేశారు?

బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేసి ఇలా నిరుపయోగంగా ఎందుకు వదిలేశారో అర్థం కావడం లేదు. ఇక్కడ రోడ్డు దాటేందుకు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రోడ్డు దాటే సమయంలో అడ్డుపడుతుండంతో వాహనదారులు అదుపుతప్పి కింద పడిపోతున్నారు. దీంతో వారికి గాయాలు కావడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది.

- సతీష్, వాహనదారుడు



ఎన్నికలు నిర్వహించాలని సర్వసభ్య సమావేశంలో వివాదాలు చేస్తున్న హిల్ కౌంటీ సభ్యులు

రసాభాసగా 'హిల్‌కౌంటీ' సర్వసభ్య సమావేశం

- సమావేశం మధ్యలోనే వెళ్లిపోయిన తాత్కాలిక అధ్యక్షుడు
- 12 మందిలో ఏడుగురు సభ్యుల రాజీనామా
- కమిటీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాని సభ్యుల తీర్మానం

నిజాంపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని హిల్ కౌంటీ వాసుల సర్వసభ్య సమావేశం మంగళవారం రసాభాసగా జరిగింది. ఈ సమావేశంలో హిల్ కౌంటీ రెసిడెంట్స్ ఎస్ఎఫ్‌టీ విషయంలో ఒక న్యాయవాది వేసిన కేసు కారణంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మధ్య విబేదాలకు కారణమైంది. ఈ సమావేశాన్ని నిర్వహించిన తాత్కాలిక అధ్యక్షుడు ఎటువంటి నిర్ణయం తీసుకోకుండానే సమావేశం నుంచి నిష్క్రమించారు. అదే విధంగా 12 మంది సభ్యులు గల కమిటీలో ఏడుగురు రాజీనామా చేయడంతో సంఘం మైనార్టీలో పడిందని పలువురు తెలిపారు. ఉన్న కమిటీని రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలని హిల్ కౌంటీ సభ్యులు తీర్మానం చేసుకున్నారు.

సర్వసభ్య సమావేశం రసాభాసగా మారడానికి అనవసరమైన కేసులు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న న్యాయవాదే కారణమని, ఆయన వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని హిల్ కౌంటీవాసులు ఆరోపిస్తున్నారు.



వెంకటేశ్వరనగర్‌కు వెళ్లే రోడ్డును సగం వేసి వదిలేసిన దృశ్యం

పూర్తిగాని రోడ్డుతో పరేషాన్

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డును సగం వరకే వేసి వదిలి వేయడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని బ్యాంక్ కాలనీ నుంచి సాగర్ టైలర్ చౌరస్తా నుంచి వెంకటేశ్వరనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో రూ. 23 లక్షలతో రోడ్డు వేశారు. ఈ రోడ్డు కొంత మేర వేసి వదిలి వేయడంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు వీలుగా రోడ్డుపై స్లోప్ లేక పోవడంతో జారి పడి తీవ్ర గాయాలపాలవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు అవగాహన లేకుండా చేస్తున్న పనులతో కొత్త సమస్యలు వస్తున్నాయని పలువురు వారి తీరుపై మండి పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును పూర్తిగా వేయాలని ఆయాయ కాలనీల ప్రజలు కోరుతున్నారు.



శుభాకాంక్షలు..

టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జీలు వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు. దుండిగల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి)



కంపెనీలో చెలరేగుతున్న మంటలు

జేఎస్‌ఆర్ పాలిమర్స్‌లో అగ్నిప్రమాదం

- బాణసంచా కారణమంటున్న కంపెనీ నిర్వాహకుడు

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షిరిడీ సాయినగర్‌లో గల జేఎస్ఆర్ పాలిమర్స్‌లో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. దీపావళి కావడంతో కంపెనీలో పనిచేసే సిబ్బంది, నిర్వాహకులు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కంపెనీ నుంచి మంటలు రావడం గమనించిన స్థానికులు వెంటనే సనత్‌నగర్‌లోని అగ్నిమాపక సిబ్బందికి, బాలానగర్ పోలీసులకు, విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు. బాలానగర్, పోలీసులు, విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై ఆరా తీశారు. దీపావళి కావడం వలన అర్ధరాత్రి స్థానిక యువకులు కొందరు బాణసంచా, రాకెట్లు కాల్చారని, ఒక రాకెట్ కంపెనీ షట్టర్ వద్ద పడడంతో మంటలంటుకున్నాయని కంపెనీ నిర్వాహకుడు జగన్మోహన్ చెబుతున్నారు. తమ కంపెనీలో కన్‌స్ట్రక్షన్స్‌లో ఫ్లోరింగ్‌కు వాడే టైల్స్‌కు ఉపయోగపడే ఉపకరణాలను తయారు చేస్తామని, రెండు రోజుల్లో ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి డెలివరీ ఇవ్వాల్సి ఉండగా, ఈ ఘటన జరిగిందని వాపోయారు. సుమారు రూ. 3 లక్షల విలువ చేసే సామగ్రి కాలిపోయి ఉండవచ్చని ఫైర్ స్టేషన్ సిబ్బంది చెప్పారు.



చీరలు పంపిణీ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు

పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం బాలాజీనగర్‌లో జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ఐస్‌క్రీం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చెంచు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలా వసూలు చేసేది?

- ఇన్‌స్పెక్షన్ బంగ్లా ఆస్తి పన్ను బకాయిలు రూ. 39 లక్షలు
- వసూలు చేసేందుకు అధికారుల తంటాలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులకు ఆస్తి పన్ను వసూలులో వింత సమస్య వచ్చి పడింది. ప్రతియేటా ప్రతీ ఇంటి, వ్యాపార సముదాయాల నుంచి పన్నులు రాబట్టి ఆ డబ్బును సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులు చేయించేందుకు ఉపయోగిస్తారు. సామాన్యులెవరైనా ఒక ఏడాది పన్ను చెల్లించకపోతే మున్సిపల్ సిబ్బంది డిమాండ్ నోటీసులని, రెడ్ నోటీసులంటూ హడావుడి చేసి, చివరకు అప్పు చేసైనా పన్ను కట్టేలా చేస్తారు.

అయితే, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో దాదాపు వందేళ్ల క్రితం ఇన్‌స్పెక్షన్ బంగ్లా నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఈ భవనాన్ని పునర్నిర్మించిందని స్థానికులు చెప్తున్నారు. ఈ భవనానికి 2009లో ఇంటి నెంబర్ 02-110, పీటీఐఎన్ నెంబర్ 1150600795 ను కేటాయించిన అధికారులు ఇప్పటి వరకు ఆస్తి పన్ను వసూలు చేయకుండా వదిలేశారు. ప్రస్తుత కమిషనర్, అధికారుల సదరు బంగ్లాకు సంబంధించిన పన్ను వసూలు చేయాలని నిర్ణయించి, ఆ బంగ్లా నిర్వహణ చూసే ఎర్రమంజిల్‌లోని రోడ్లు భవనాల శాఖ అధికారులకు నోటీసు అందజేశారు. అయితే, ఇప్పటి ఆ శాఖ అధికారులు స్పందించ లేదు.

పన్ను ఎంతంటే..

జీడిమెట్ల గ్రామంలోని ఇన్‌స్పెక్షన్ బంగ్లా పన్ను బకాయి 2009-10 ఆర్థిక సంవత్సరం వరకు రూ.9,49,645 లక్షలు ఉన్నట్లు అప్పటి అధికారులు నిర్ధారించి రికార్డుల్లో నమోదు చేశారు. ఈ భవనానికి సంబంధించి అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.39,13,231 లక్షల పన్ను బకాయి ఉంది. ఈ పన్ను బకాయిల వసూలుకు అధికారులు రెండు నెలలుగా అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు.



ఇన్‌స్పెక్షన్ బంగ్లా

నోటీసులు పంపించాం : డీసీ



ఈ విషయంపై ఉప కమిషనర్ నర్సింహను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా... గతంలో ఉన్న వారెవ్వరూ పన్నులు వసూలు చేయలేదని మా దృష్టికి వచ్చింది. ప్రస్తుతమున్న పన్నులను చెల్లించాలని ఆర్ అండ్ బీ అధికారులకు నోటీసులు అందజేశాం. పన్నుల వసూళ్లలో ఉన్నతాధికారుల సలహాలతో ముందుకెళ్తున్నాం.

- నర్సింహ, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్

రక్తదానానికి యువత ముందుకు రావాలి

- నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

జీడిమెట్ల, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : శాంతిభద్రతల పరిరక్షణలో నిర్విరామంగా సేవలందిస్తున్న నగర పోలీసులు మహారక్తదానంతో వేలాది మంది ప్రాణాలకు రక్షకులయ్యారని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. మంగళవారం నిమ్స్ ఆస్పత్రిలో అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌తో కలిసి ఆయన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ గడ్డం మల్లేశంను సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 400 మంది రక్తదానం చేశారు. ఇందులో 146 మంది నిమ్స్ బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేశారన్నారు. వీరు ఇచ్చిన రక్తంతో ఎందరో ప్రాణాలను కాపాడిన వారు అవుతారని నిమ్స్ డైరెక్టర్ అభినందించా రు. అత్యవసర కేసులు, అవయవాల మార్పిడి సమయంలో రక్తం కొరత ఇబ్బందిగా మారుతోందని, జీడిమెట్ల పోలీసుల స్ఫూర్తితో యు వత రక్తదానానికి ముందుకు రావాలని డాక్టర్ బీరప్ప అన్నారు. ఇన్‌స్పెక్టర్ మల్లేశం మాట్లాడుతూ, రక్తదానానికి చాలా మంది భయపడుతుంటారని, ఒక్కసారి రక్తం దానం చేస్తే దాని విలువ తెలుస్తుందన్నారు.



జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశంను సన్మానిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

పోలీసు అమరవీరులకు నివాళి

పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది అమరులైన పోలీసులకు నివాళులర్పించి, రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకోవడానికి గల కారణం, జరిగిన సంఘటనలను జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశం సిబ్బందికి వివరించారు. పోలీస్ స్టేషన్‌లో 18వ తేదీన రక్త దానం చేసిన విద్యార్థులను సీఐ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



జీడిమెట్ల పీఎస్ ఆవరణలో మౌనం పాటిస్తున్న సీఐ తదితరులు

ఐటీ కారిడార్‌లో ఆటోవాలా స్టంట్స్

- రాయదుర్గం పీఎస్‌లో కేసు నమోదు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లోని టీ హబ్ ఎదురుగా దీపావళి వేళ ఆటో డ్రైవర్ స్టంట్స్ చేశాడు. ఆటోతో డ్రైవర్ స్టంట్స్ చేయడంతో స్థానికులు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకోవడంతో వారిని చూడగానే అప్పటి వరకు ఫీట్లు చేస్తున్న ఆటో డ్రైవర్ వేగంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. పోలీసులు పెట్రోలింగ్ వాహనం దిగి వెంబడించినా అతడు దొరకలేదు. ఈ సంఘటనపై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. స్థానికుల నుంచి వీడియోలు సేకరించారు. చుట్టు పక్కల ఉన్న సీసీ టీవీ కెమెరాలను పరిశీలించి ఫుటేజీలను తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కాగా ఈ ఘటనపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కీలక ప్రాంతమైన ఐటీ కారిడార్‌లో రోడ్లపై ఇలా చేయడం వల్ల హైదరాబాద్ నగరానికి చెడ్డపేరు వస్తోందని, ఇలాంటి అల్లరి మూకల ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



స్టంట్స్ చేస్తున్న ఆటోవాలా

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి: కూన

దుండిగల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్య పరిస్థితుల్లో ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలు సీఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన ఎడిగొట్ల మాధురి, కట్టుల మార్కండేయులు అనారోగ్యం బారిన పడి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం కూన శ్రీశైలంగౌడ్ సిఫార్సుతో దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారికి రూ. 50 వేలు చొప్పున ఆర్థిక సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను మంగళవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఉదయ్, రామ్‌గౌడ్, చోటు, యాదగిరి, సురేష్, విజయ్, రవి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీలను అందజేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

అద్దె బిల్లులు రాక అవస్థలు

- అంగన్‌వాడీ భవనాల అద్దె కోసం నిర్వాహకులపై యజమానుల ఒత్తిడి
- అప్పు తెచ్చి చెల్లిస్తున్న టీచర్లు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో కేంద్రాల నిర్వాహకులు (టీచర్లు) అవస్థలు పడుతున్నారు. దాదాపు 8 నెలలు అద్దె డబ్బులు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో అప్పులు తెచ్చి అద్దెలు చెల్లించలేక టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- కుత్బుల్లాపూర్ ఐసీడీఎస్ కార్యాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు జనవరి నుంచి ప్రభుత్వం నుంచి అద్దె బిల్లులు మంజూరు కాలేదు. అద్దె డబ్బుల కోసం ఇళ్ల యజమానుల ఒత్తిడి ఎక్కువ కావడంతో కొందరు అప్పులు చేసి అద్దెలు చెల్లించారు. అయితే, ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించకపోవడంతో అప్పులకు వడ్డీ రెట్టింపు అవుతుందని టీచర్లు ఆందోళన చెందుతున్నారు.
- కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలోని 190, కూకట్‌పల్లి, బాలానగర్ పరిధిలో 123 అంగన్‌వాడీ కేంద్రాలుండగా కుత్బుల్లాపూర్ ఐసీడీఎస్ కార్యాలయం పరిధిలో మొత్తం 313 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 251 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిలో గదిని బట్టి రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు చెల్లిస్తున్నారు. భవనంలో వంటగది, హాల్, బాత్‌రూమ్ ఉండాలి. సుమారు గదిలో 30 మంది చిన్నారులు ఉండేందుకు అనువుగా ఉండాలి.
- కుత్బుల్లాపూర్‌లో ఎక్కువగా పేదలు నివసించే ప్రాంతాలు ఉన్నాయి. దీంతో అద్దె గదులకు గిరాకీ ఎక్కువగా ఉంది. యజమానులు అద్దెలు నెల వారీగా చెల్లించాలని టీచర్లపై ఒత్తిడి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అద్దెలను చెల్లించాలని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు వేడుకుంటున్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలు



ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రంగారెడ్డినగర్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్‌గౌడ్,డివిజన్ నాయకులు,కార్యకర్తలు. పేట్‌బషీరాబాద్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి)



ఓపెన్ ప్లాటులో పెరిగిన పిచ్చి మొక్కలు

ఓపెన్ ప్లాటులో పిచ్చి మొక్కలతో దోమల విజృంభణ

కుత్బుల్లాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వైపు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న ఖాళీ ప్లాటులో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. పిచ్చి మొక్కలు పెరిగిన ఆ స్థలంలో కొందరు చెత్తను పట్టుకొచ్చి పడేస్తున్నారు. దీంతో దోమలు పెరిగిపోతున్నాయి. నివాసాల మధ్య ఉన్న ఈ ప్లాటులోని పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకొని దోమల నుంచి తమను రక్షించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



రోడ్డుకు మరమ్మతులు చేయండి సారూ..

కుత్బుల్లాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్‌లోని రోడ్ నెంబర్ 5 నుంచి పద్మానగర్ ఫేజ్-2కు వెళ్లే రోడ్డు శిథిలమైంది. వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



టపాసులు ఎత్తుకెళ్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

నిబంధనల పేరుతో అక్రమ వసూళ్లు!

- క్రాకర్స్ షాపుల వారి నుంచి టపాసులు, డబ్బు లూటీ

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ పారిశుధ్య విభాగం సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి క్రాకర్స్ దుకాణాల నిర్వాహకులను దీపావళి రోజున హడలెత్తించారు. నిబంధనలు పేరుతో హైదర్‌నగర్ డివిజన్‌లో రూ.25 వేల జరిమానా చెల్లిస్తారా? సామగ్రి ఎత్తుకెళ్లమంటారా? అని బెదిరింపులకు దిగారని, తీరా వేల విలువైన పటాకులు, నగదు తీసుకెళ్లాడని పలువురు బాధితులు 'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనం తీసుకొచ్చి 10 మంది సిబ్బందితో టపాసుల దుకాణాల నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేసి, తమ అవసరాన్ని క్యాష్ చేసుకున్నాడని వాపోయారు. ఇలాంటి ఉద్యోగులను వదిలిపెట్టకూడదని, అవినీతి అధికారులకు తగిన శిక్ష పడేలా చూడాలని వేడుకుంటున్నారు. ఇంత జరిగినా సర్కిల్ ఉన్నతాధికారులు తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎస్ఎస్ పాత్రదారేనా? అన్న సందేహాలు వ్యకమవుతున్నాయి. సూత్రదారుల మేరకు ఆయన ఇంతగా దిగజారి వ్యవహరించారా అని ఉద్యోగులు సైతం చర్చించుకుంటున్నారు. విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? వసూళ్లు చేసిన దాంట్లో తిలాపాపం.. తలా పిడికెడులో భాగస్వామ్యం అయినందున వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

మానసిక స్థితి సరిగా లేని యువకుడి అదృశ్యం



వినయ్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మానసిక స్థితి సరిగా లేని యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆల్విన్‌కాలనీకి చెందిన శేఖర్ కుమారుడు వి.వినయ్‌గౌడ్(28)కు మానసిక స్థితి సరిగా లేదు. కాగా ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగా తెలిసిన వాళ్లు, స్నేహితుల సాయంతో మంగళవారం అతడిని పట్టుకుని ఇంటికి తీసుకువస్తుండగా జేఎన్‌టీయూ వద్దకు రాగానే వాహనం నుంచి దిగి పారిపోయాడు. దీంతో చుట్టుపక్కల గాలించినా ఎటువంటి ఫలితం లేకపోవడంతో తండ్రి కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు పోలీసుస్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

బాలానగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించి పోలీస్ స్టేషన్ పనితీరు, ఎఫ్ఐఆర్ నమోదు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ నరేశ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. శనివారం అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు.